RNI NO:APTEL /2023/90201

రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 346 | 06 శుక్రవారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

ఇప్పుడు జరుగుతున్నవి ఎన్నికలేనా?: జగన్



తాడేపల్లి, రాజధాని వాయిస్ : అధికార దుర్వినియోగం, రౌడీయిజంతో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు.. చంద్రబాబుకు పారదర్శక ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేదు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించకుండా అధికార దుర్వినియోగం, రౌడీయిజంతో ప్రజాస్వామ్యాన్ని అన్ని రకాలుగా ఖూనీ చేశారని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పారదర్శకంగా ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేదని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి మరింత దయనీయ స్థితికి దిగజారారని ధ్వజమెత్తారు.ఎన్నికల నామినేషన్ల నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో అక్రమాలు చోటుచేసుకున్నాయని జగన్ ఆరోపించారు. స్ట్రూటినీ సమయంలో అధికారులే పత్రాలను చించివేశారని, పోలీసులు, అధికారులు మాఫియా ముఠాగా ఏర్పడ్డారని విమర్శించారు. ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకోవాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం చంద్రబాబుకు తొత్తుగా మారిందని ఆరోపించారు. 17 మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, మరికొన్ని చోట్ల నామినేషన్లను - మిగతా 2లో..

ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్

- బ్యాలెట్ పెట్టెల్లో 21 వేల మంది అభ్యర్థుల భవితవ్యం
- రాష్ట్రవ్యాప్తంగా 65 నుంచి 68 శాతం పోలింగ్ అంచనా
- పలుచోట్ల వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు.. అదే రోజు ఫలితాలు



అమరావతి, రాజధాని వాయిస్ ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం వేళ పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా చాలా ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటలకు క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ పెట్టెల్లో నిక్షిప్తమైంది.మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకోగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో సుమారు 21,012 మంది అభ్యర్థులు పోటీ పడగా, వారి రాజకీయ భవితవ్యం ఓటర్ల తీర్పుపై ఆధారపడి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలు, రాజకీయ పార్టీల బలాబలాలు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపినట్లు విశ్లేషణలు సాగుతున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను - మిగతా 2లో..

తిరుమల లడ్డూ కల్తీ కేసు బదిలీకి సుప్రీం నిరాకరణ

- మరో రాష్ట్రానికి విచారణ మార్చాలన్న పిటిషన్ కొట్టివేత
- మహారాష్ట్ర సంస్థ ఎండీ దాఖలు చేసిన వ్యాజ్యం
- ఏపీలోనే సాక్షులు, ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్య
- సిట్ దర్యాప్తును గుర్తుచేసిన సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ తిరుమల లడ్డూ తయా రీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ వ్యవహారానికి సంబం ధించిన కేసు విచారణను ఆంధ్రప్రదేశ్ వెలుపల మరో రాష్ట్రానికి బదిలీ చేయాలన్న పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విచారణను మహారాష్ట్రకు లేదా మరే ఇతర రాష్ట్రానికి మార్చాలన్న అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ మేరకు మహారాష్ట్రకు చెందిన మాల్గంగా మిల్క్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మచింద్ర శాంతారామ్ లంకే దాఖలు చేసిన బదిలీ పిటిషన్పై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మచింద్ర శాంతారామ్ లంకే తరపు న్యాయవాది - మిగతా 2లో..

ఎస్ఈసీని బోనులో నిలబెడతాం



అమరావతి,రాజధాని వాయిస్ : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా కూటమి వ్యవహరిస్తోందని వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన అక్రమాలే పరిషత్ ఎన్నికల్లో పునరావృతమయ్యాయని విమర్శించారు. ఎన్నికల్లో అక్రమాలపై న్యాయ పోరాటం చేస్తామని, సుప్రీం కోర్టు ఆదేశాలు బేఖాతరు చేసిన ఎస్ఈసీని బోనులో నిలబెడతామని హెచ్చరించారు. పరిషత్ ఎన్నికల్లో కూటమి నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని రాష్ట్ర ఎన్నికల సంఘానికి గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'రాష్ట్రంలో 31,500 పోలింగ్ కేంద్రాలు ఉంటే. కేవలం 16 వేల బూత్ల్లోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మిగిలిన చోట వీడియో తీస్తున్నామని ఎన్నికల సంఘం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రాల నుంచి ఏజెంట్లను బయటకు పంపి కూటమి నాయకులు రిగ్గింగ్ చేశారు. పెట్రోల్ బాంబులతో భయాందోళనలు సృష్టించారు. మున్సిపల్ ఎన్నికల్లో రీకౌంటింగ్ పేరుతో ఫలితాలనే మార్చేశారు. ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా చర్యలు లేవు' అని ఆరోపించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న హోంమంత్రి అనిత



నక్కపల్లి.నవంబర్ 6రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నక్కపల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 209వ పోలింగ్ బూత్లో సాధారణ ఓటరుగా క్యూలైన్లో నిలబడి ఆమె ఓటు వేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న హోంమంత్రి అనిత ఉపమాక గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఒకే వేదికపై విజయ్, జగన్, కేటీఆర్



చెన్నై, రాజధాని వాయిస్ : తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ఏపీ మాజీ సీఎం జగన్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ ఒకే వేదికపై కనిపించారు. చెన్నైలో జరిగిన వివాహ వేడుక ఇందుకు వేదికైంది. జగన్ బాబాయ్ వైఎస్ జార్జ్రెడ్డి కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహం ఉజ్వల్తో జరిగింది. గురువారం చెన్నైలోని ఓ హోటల్లో క్రైస్తవ మత సంప్రదాయం ప్రకారం జరిగిన ఈ వివాహానికి జగన్ దంపతులు, కేటీఆర్ దంపతులు, విజయ్, నటి త్రిష హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జగన్, విజయ్ ఆత్మీయాలింగనం చేసుకున్నారు. విజయ్, జగన్, కేటీఆర్ సరదాగా ముచ్చటించుకున్నారు. విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, సినీ నటుడు మంచు మనోజ్ దంపతులు, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కూడా హాజరయ్యారు. వేదిక ముందు వరుసలో గౌతం అదానీతో కలిసి విజయ్, జగన్ కూర్చుని మాట్లాడుతూ కనిపించారు.

అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించం డీజీపీ హరీశ్కుమార్ గుప్తా



అమరావతి, రాజధాని వాయిస్ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు డీజీపీ హరీశ్కుమార్ గుప్తా వెల్లడించారు. బ్యాలెట్ బాక్సులు ఉంచే స్ట్రాంగ్ రూమ్ల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల విధుల్లో అంకితభావంతో పని చేసిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. పరిషత్ ఎన్నికల సందర్భంగా 15 జిల్లాల పరిధిలో 37 ఘటనలు జరిగినట్లు చెప్పారు. వాస్తవ పరిస్థితుల ఆధారంగా పోలింగ్, శాంతిభద్రతలకు ఆటంకం కలిగించిన వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు. పరిషత్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమన్నారు.

సామాన్య ఓటరుగా మంత్రి అచ్చెన్నాయుడు క్యూలైన్ నిలబడి ఓటు హక్కు వినియోగం



నిమ్మాడ నవంబర్ 6రాజధాని వాయిస్ : అధికారిక హోదాను పక్కనపెట్టి ప్రజాస్వామ్య విలువలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పెద్దపీట వేశారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన తన సతీమణి విజయమాధవి, కుమారుడు కృష్ణమోహన్ నాయుడుతో కలిసి సామాన్య ఓటరులా క్యూలైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి హోదాలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రత్యేక ప్రోటోకాల్ ఆశించకుండా ఇతర ఓటర్లతో పాటు వరుసలో నిలబడటం స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఓటు అనేది కేవలం ముద్ర కాదని, ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తిమంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తావులేకుండా అర్హులందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తికిగడువు పెంపు?

అమరావతి, రాజధాని వాయిస్ : పోలవరం తొలిదశ కచ్చితంగా ఎప్పుడు పూర్తి అవుతుందో తేల్చి చెప్పేందుకే ఆ ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆ కమిటీని కోరింది. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, డిజైన్ల ఆమోదం, ఏ విభాగంలో పని పరిమాణం ఎంతుంది? 2027 మార్చి నెల దాటి ఇంకా ఎంతకాలం సమయం పడుతుంది? అన్న అంశాలను కమిటీ అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఆ నివేదిక ఆధారంగా పోలవరం పనుల గడువు పెంచేలా కేంద్రజల్శక్తిశాఖ అనుమ తి కోసం అథారిటీ లేఖ రాయాలి. ఆ అనుమతి ఉంటేనే 2027-28 ఆర్థిక సంవత్సరంలోనూ కేంద్రం ఇచ్చే నిధులు ఖర్చు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ మేరకు పీపీఏ సీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కమిటీలో పీపీఏ సభ్య కార్యదర్శి, పోలవరం అథారిటీ చీఫ్ ఇంజినీరు (ప్లానింగు, డిజైన్), రాష్ట్ర జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్, వ్యాప్కోస్ జనరల్ మేనేజర్, పునరావాస కమిషనర్లను సభ్యులుగా నియమించారు. కిందటి నెలలో కేంద్రజల్శక్తి కార్యదర్శి పోలవరంపై సమీక్షించిన సందర్భంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది.

ఎందుకీ కమిటీ?

పోలవరం ప్రాజెక్టు తొలిదశకు కేంద్రం రూ.30,436.95 కోట్లతో అంచనాలను 2024 జూన్ తర్వాత సవరించింది. ఈ ప్రాజెక్టులో ం41.15 మీటర్ల ఎత్తులో నీరు నిలిపేందుకు వీలుగా ఈ నిధులు మంజూరు చేసింది. అప్పటి వరకు ఇచ్చిన నిధులు పోను - మిగతా 2లో..

పోలింగ్ సరళిని పరిశీలించిన మంత్రి



ఏఎస్‌పేట, రాజధాని వాయిస్ : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో మంత్రి అన్నం రామనారాయణరెడ్డి ఏఎస్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల పోలింగ్ సరళిని స్వయంగా పరిశీలించారు. గ్రామాల్లో ఓటింగ్ ఏ విధంగా కొనసాగుతోంది, ఓటర్లు ఎంతమంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు అనే వివరాలను తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ నాయకులతో చర్చించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితులు, ఓటర్ల రాకపోకలు, ఓటింగ్ నిర్వహణ తీరుపై స్థానిక నాయకులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతున్న తీరును గమనించారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అంశాలపైనా వివరాలు సేకరించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక నాయకులకు సూచించారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన కీలకమైన ప్రజాస్వామ్య ప్రక్రియ అని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రజల ఓటు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని తెలిపారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుందని గుర్తుచేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో సంయమనం పాటిస్తూ ప్రజాస్వామ్య సంప్రదాయా లను గౌరవించాలని పేర్కొన్నారు. ఓటర్లకు ఇబ్బందులు కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నం రామనారాయణరెడ్డి అన్నారు. ఓటు హక్కును వినియోగించుకో వడం ద్వారా ప్రజలు తమ గ్రామాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే అవకాశం పొందుతారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఉత్సా హంగా పోలింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలు, నాయకులు సమష్టిగా సహకరించాలని కోరారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తికిగడువు పెంపు?



రూ.12,157.53 కోట్లు ఇచ్చేందుకు, అదీ అడ్వాన్సుగా అందజేసేందుకు కేంద్రం అనుమతించింది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రం తీసుకున్న కీలక నిర్ణయం ఇది. కేంద్ర మంత్రి మండలి ఈ నిధులు ఇచ్చేందుకు అనుమతిస్తూ ప్రాజెక్టు తొలిదశను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని గడువు విధించింది. ఒక వేళ ఆలస్యమైతే ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని షరతు విధించింది. 2026 మార్చి ఆఖరుకు పూర్తయ్యే పరిస్థితులు లేకపోవడంతో 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయాలంటూ ఈ ఏడాది మార్చిలో కేంద్ర జల్‌శక్తి అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం నిర్మాణం వేగంగా సాగుతున్నా 2027 మార్చి ఆఖరుకు ఎంత వరకు పూర్తవుతుందనేది కాస్త అనుమానమే. 2027 జూన్ నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయగలమనే నమ్మకం అధికార యంత్రాంగంలో కనిపిస్తోంది. ఇందుకు కేంద్రం నుంచి గడువు పెంపు ఉత్తర్వులు అందుకోవాల్సి ఉంటుంది. అంచనాల సవరణ కమిటీ ఆమోదం, అనుమతి మేరకు 2027 మార్చి 31 వరకే నిధులు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంది. తదుపరి ఆర్థిక సంవత్సరంలోకి అంటే 2027-28లో పోలవరంపై ఖర్చు చేయాలంటే కేంద్రం నుంచి ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో తదుపరి ఆర్థిక సంవత్సరంలో పోలవరంపై రూ.981.12 కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం నుంచి గడువు పెంపు అనుమతి కోసం లేఖ రాసే క్రమంలో పోలవరం అథారిటీ ఒక కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేయాలని భావించింది. ఈ కమిటీ పోలవరం ప్రాజెక్టు ప్రస్తుత నిర్మాణ, ఆర్థిక పురోగతిని మదింపు చేయాలి. ప్రధాన డ్యాం నిర్మాణానికి అవసరమైన ఆకృతుల అనుమతులు, పూర్తి చేసేందుకు ఉన్న సాధన సంపత్తి, రక్షణ పనులకు సంబంధించిన అంశాలు పరిశీలించాలి. 2027 మార్చి తర్వాత ఎంత కాలానికి పూర్తి చేయగలరు? అందుకు తగ్గ వనరులు ఉన్నాయా?లేదా? అన్న అంశమూ పరిశీలించాలి. భూసేకరణ, పునరావాస కాలనీల నిర్మాణ వాస్తవ పరిస్థితులు పరిశీలించి, ఎప్పటికి పూర్తి అవుతాయో తేల్చాలి. చేయబోయే పనులన్నీ రూ.30,436.95 కోట్ల పరిధిలోనే ఉండాలి. పోలవరం పనుల గడువు పెంపు కోరుతూ కేంద్రజల్‌శక్తికి నివేదించేందుకు వీలుగా ఈ నివేదిక ఉండాలి.

ముగిసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్

77 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అదేవిధంగా 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన స్థానాలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ సాధారణంగా సాగినప్పటికీ పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బాంబులతో దాడులు జరిగినట్లు సమాచారం. మరికొన్ని చోట్ల కర్రలు, రాళ్లతో ఇరువర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలాలకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల ప్రభావం పోలింగ్‌పై పెద్దగా పడలేదని అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు ఎన్నికల నిబంధనల ప్రకారం బ్యాలెట్ పెట్టెలకు సీళ్లు వేశారు. రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రియను పూర్తి చేసి, కట్టుదిట్టమైన భద్రత మధ్య వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏదైనా పోలింగ్ కేంద్రంలో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే నవంబర్ 6న అక్కడ తిరిగి పోలింగ్ నిర్వహించే అవకాశం ఉందని ఎన్నికల వర్గాలు తెలిపాయి. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి, బ్యాలెట్ పెట్టెల పరిరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 7న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. అభ్యర్థుల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొనడంతో రాజకీయ పార్టీలు, పోటీ చేసిన అభ్యర్థులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ద్వారా గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ తుది దశకు చేరుకోనుంది.

కొత్తపట్నం తీరానికి కొట్టుకొచ్చిన నాలుగు మృతదేహాలు



కొత్తపట్నం,రాజధాని వాయిస్ : ప్రకాశం జిల్లాలో సముద్ర ప్రమాదం విషాదాన్ని నింపింది. కొత్తపట్నం మండలం పిన్నివారిపాలెం సముద్ర తీరంలో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు బోటు బోల్తా పడిన ఘటనలో గల్లంతైన వారిలో నలుగురి మృతదేహాలు గురువారం కొత్తపట్నం తీరానికి కొట్టుకొచ్చాయి. సముద్రంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తమిళనాడుకు చెందిన 15 మంది బోటులో ప్రయాణిస్తుండగా పిన్నివారిపాలెం సమీప సముద్రంలో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. సముద్ర అలల ఉద్ధృతికి బోటు అదుపుతప్పి బోల్తా పడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బోటులో ఉన్నవారిలో పలువురు గల్లంతైనట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ప్రమాదం జరిగిన రెండు రోజుల తర్వాత నలుగురి మృతదేహాలు సముద్రంలో కొట్టుకొచ్చి కొత్తపట్నం తీరానికి చేరడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. మృతులంతా తమిళనాడుకు చెందినవారిగా ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. మృతదేహాలను చూసిన స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. సముద్ర ప్రమాదంలో గల్లంతైన మిగిలిన వారి ఆచూకీపై ఉత్కంఠ నెలకొంది. బోటులో ప్రయాణించిన 15 మందిలో ఎంతమంది సురక్షితంగా బయటపడ్డారు, ఇంకా ఎంతమంది గల్లంతయ్యారనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలు, బోటు ప్రయాణానికి సంబంధించిన వివరాలు అధికారుల పరిశీలనలో వెల్లడయ్యే అవకాశం ఉంది.కొత్తపట్నం తీరంలో మృతదేహాలు కొట్టుకొచ్చిన ఘటనతో సముద్ర ప్రాంత గ్రామాల్లో విషాద వాతావరణం నెలకొంది. మృతుల కుటుంబాలకు సమాచారం అందించే ప్రక్రియతో పాటు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సముద్రంలో ప్రయాణించే వారు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయురాలి మృతి

- పోలింగ్ కేంద్రంలో అస్వస్థతతో కుప్పకూలిన హరితగౌడ్
- గుండెపోటుతో మధ్యాహ్నం 12.50 గంటలకు కన్నుమూత
- ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి
- కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ భరోసా



అనంతపురం, రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్ లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు హరితగౌడ్ (58) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఆమె అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ పోలింగ్ కేంద్రంలోనే కుప్పకూలిపోవడంతో అక్కడి సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారిణి ఆకస్మికంగా కుప్పకూలడంతో కేంద్రంలో ఆందోళన నెలకొంది.వెంటనే స్పందించిన వైద్య సిబ్బంది హరితగౌడ్‌ను కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఆమె ప్రాణాలను కాపాడలేకపోయారు. గుండెపోటు కారణంగా మధ్యాహ్నం సుమారు 12.50 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ విధుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ఈ ఘటన జరగడంతో ఎన్నికల సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయురాలు మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.మృతురాలు హరితగౌడ్ అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం పూలకుర్తి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. విద్యాబోధనతో పాటు ఎన్నికల విధుల్లోనూ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఘటన విషయం తెలిసిన వెంటనే సహచర ఉపాధ్యాయులు, ఎన్నికల సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణ వైద్య సహాయం అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరితగౌడ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన ఉపాధ్యాయురాలి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఆమె మృతి పట్ల ముఖ్యమంత్రి స్పందనతో పాటు కుటుంబానికి అండగా ఉంటామన్న హామీ ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా హరితగౌడ్ మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుకు గురై మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన వెంటనే అత్యవసర వైద్యం అందించినప్పటికీ ప్రాణాలు దక్కకపోవడం కలచివేసిందని సామాజిక మాధ్యమం ద్వారా స్పందించారు. హరితగౌడ్‌కు నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎన్నికల విధుల్లో విషాదకర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలన్న డిమాండ్ కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

‘ఓటర్‌కు కనీసం ఓటు వేసే అవకాశం ఇవ్వలేదు’



కడప, రాజధాని వాయిస్ : పరిషత్ ఎన్నికల నిర్వహణలో సైతం ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి మండిపడ్డారు. మొత్తంగా స్థానిక ఎన్నికల్ని అపహాస్యం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ స్థానిక ఎన్నికల్లో అడుగడుగున యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, చరిత్రలో ఇంత ఘోరంగా ఎప్పుడూ ఎన్నికలు జరగలేదన్నారు. ఎన్నికల్లో కనీసం ఓటరును ఓటు వేసే అవకాశం కూడా ఇవ్వకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేశారన్నారు. పులివెందుల పార్టీ కార్యాలయంలో ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. ‘ మున్సిపల్ ఎన్నికల తరహాలోనే జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలు.జరిగాయి. పోలీసులే ఎన్నికలు నిర్వహించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారు కూటమి ప్రభుత్వానికి ఎన్నికల అధికారులు వత్తాసు పలికారు. మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించారు. పోలింగ్ కేంద్రంలో మా పార్టీ ఏజెంట్లను అనుమతించలేదు. ఇతర ప్రాంతాల నుంచి జనాలను తరలించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సైక్లింగ్ చేశారు. రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. ఎస్పీకి ఫోన్ చేసి తమ పార్టీ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని కోరిన పట్టించు కోలేదు. పులివెందులలో జరిగిన అక్రమాలపై ఎస్ఈసీకి పిర్యాదు చేశాం. మా విన్నపం మేరకు ఆ ప్రాంతాల్లో రీపోలింగ్ చేయాలి. ఎస్ఈసీ స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తాం. సీసీ పూటేజీను నిశితంగా పరిశీలించాలి. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడ ఎన్నికల అదికారులు తుంగలో తొక్కారు. మేబు అడిగినట్టు సీసీ ఫూటేజ్ హార్డ్ డిస్క్ ఇస్తే వారి లీలలు బయట పడతాయి. మాకు ప్రజల బలం ఉందనే భయంతో కూటమి పార్టీలు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడ్డారు’ అని ధ్వజమెత్తారు.

ఇప్పుడు జరుగుతున్నవి ఎన్నికలేనా?: జగన్

తిరస్కరించారని తెలిపారు. 22 మున్సిపాలిటీల్లో నామినేషన్ల దశలోనే పోటీ లేకుండా చేశారని పేర్కొన్నారు.84 జడ్పీటీసీ స్థానాల్లో, 2,109 ఎంపీటీసీ స్థానాల్లో తమ పార్టీ నేతలను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. పలుచోట్ల పార్టీ అభ్యర్థులను అరెస్టు చేయడంతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లను కూర్చోనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీని ఎన్నికల్లో పోటీ చేయనివ్వకపోతే ఇక ఎన్నికలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు.నామినేషన్ల ప్రక్రియ నుంచి స్ట్రూటినీ, పోలింగ్ బూత్‌లు, పోలింగ్ శాతం, బ్యాలెట్ బాక్సులు, చివరకు ఫలితాల వరకు అన్ని దశల్లోనూ రిగ్గింగ్ జరిగిందని జగన్ ఆరోపించారు. ఇన్ని అక్రమాలను అధిగమించి తమ పార్టీ అభ్యర్థులు గెలిచినా, ఆ ఫలితాలను సైతం తారుమారు చేశారని విమర్శించారు. ఇలాంటి పరిణామాలను గెలుపుగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ కూడేరులో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను పోలీసులు నిర్బంధించారని, మురట్లలో టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడుతుంటే సీఐ రాజు అండగా నిలిచారని ఆరోపించారు. వెలిగండ్లలో తమ పార్టీ ఏజెంట్లను లాగిపడేశారని, సుంకేశులలో ఏజెంట్ల ఫారాలను చింపివేసి దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. చంద్రగిరి సాయినగర్‌లో దొంగ ఓటర్లను తమ పార్టీ నాయకులు పట్టుకున్నారని, అన్నమయ్య జిల్లా పీలేరులో టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు.పులివెందుల అచ్చివెల్లిలో ఓటర్లపై పోలీసులు లాఠీఛార్జి చేశారని, వేములలో ఓటర్లను స్లిప్పులు తీసుకుని వెళ్లిపోవాలని బెదిరించారని తెలిపారు. లింగాల మండలంలో దాడులకు పాల్పడేందుకు టీడీపీ కార్యకర్తలు రాడ్లు, కర్రలు సిద్ధం చేసుకున్నారని ఆరోపించారు. వేములలో ఏజెంట్లను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించారని, మోటునూతనపల్లిలో మహిళా ఓటర్లపై లాఠీఛార్జి చేశారని విమర్శించారు.రైల్వేకోడూరు మండలం నల్లపురెడ్డిపల్లెలో పోలీసుల సమక్షంలోనే పెట్రోల్ బాంబులతో టీడీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డాయని, ప్రకాశం జిల్లా శివరాంపురంలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయిలోనూ తమ పార్టీ ఏజెంట్లను అడ్డుకున్నారని తెలిపారు.

తిరుమల లడ్డూ కల్తీ కేసు బదిలీకి సుప్రీం నిరాకరణ

పిటిషన్‌లో పలు అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నాయకులు ఈ కేసుపై తరచూ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పరిస్థితులు స్వేచ్ఛాయుతమైన విచారణకు ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని కోర్టుకు వివరించారు. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ప్రభావం చూపే అవకాశం ఉన్నందున విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. అయితే ఈ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు.ఈ కేసు దర్యాప్తును సుప్రీంకోర్టు స్వయంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్వహిస్తున్న విషయాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. దర్యాప్తు ప్రక్రియపై ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణ, మార్గదర్శకత్వం ఉన్న నేపథ్యంలో మరో రాష్ట్రానికి విచారణను మార్చాల్సిన అవసరం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ అంశంపై రాజకీయ నాయకులు బహిరంగంగా వ్యాఖ్యలు చేయకూడదని గతంలోనే ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించింది.కేసుకు సంబంధించిన సాక్షులు, సాక్ష్యాధారాల్లో ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవేనని ధర్మాసనం పేర్కొంది. విచారణకు అవసరమైన ఆధారాలు, సంబంధిత వ్యక్తులు ఏపీలోనే ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. కేవలం రాజకీయ నాయకుల ప్రకటనలను కారణంగా చూపుతూ విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలన్న వాదనను అంగీకరించలేదు. ఈ కేసులో దర్యాప్తు ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో కొనసాగుతున్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జయమాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం బదిలీ పిటిషన్‌లో జోక్యం చేసుకునేందుకు నిరాకరిస్తూ దానిని కొట్టివేసింది. దీంతో తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు విచారణను మరో రాష్ట్రానికి మార్చాలన్న పిటిషనర్ ప్రయత్నానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కేసు దర్యాప్తు, తదుపరి న్యాయపరమైన ప్రక్రియ ప్రత్యేక దర్యాప్తు బృందం, సంబంధిత న్యాయస్థానాల పరిధిలో కొనసాగనుంది.

కోవూరులో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్



నెల్లూరు, రాజధాని వాయిస్ : కోవూరు నియోజకవర్గంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఎన్నికల ప్రక్రియను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వర్షం కురుస్తున్న ప్పటికీ వెనుకడుగు వేయకుండా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎన్నికల నిర్వహణ తీరును సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రాకపోకలు, ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళిపై వివరాలు తెలుసుకున్నారు. కోవూరులోని శాంతిన గర్, పడుగుపాడులో టీఎన్‌సీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రశాంతి రెడ్డి సందర్శించారు. అక్కడ ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా అనే అంశంపై ఆరా తీశారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సౌకర్యాలు ఉన్నా యా అని పరిశీలించారు.కొడవలూరు మండలంలోని ఉత్తర రాజుపాళెం, విడవలూరు, అన్నారెడ్డిపాళెం, ముదివర్తి, ఊటుకూరు, రామతీర్థం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను కూడా ఎమ్మెల్యే సందర్శించారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి స్థానిక నాయకులతో మాట్లాడారు. ప్రతి ప్రాంతంలోనూ ఎన్నికల పరిస్థితులపై సమాచారం సేకరించారు. వర్షం కారణంగా పోలింగ్‌కు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయా న్ని కూడా తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ప్రశాంతి రెడ్డి అధికారులతో నిరంతరం సంప్రదిం పులు జరిపారు. పోలింగ్ శాతంపై వివరాలను అడిగి తెలుసుకుం టూ ఎన్నికల ప్రక్రియను సమీక్షించారు. స్థానిక నాయకుల నుంచి కూడా పరిస్థితులపై సమాచారం సేకరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణ, ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పరిస్థితులను పర్యవేక్షించారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగింది. వర్షం పడుతున్నప్పటికీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివిధ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శిం చడం, అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం ద్వారా ఎన్నికల నిర్వహణపై నిరంతరం దృష్టి సారించారు. పోలింగ్ కేం ద్రాల వారీగా పరిస్థితులను సమీక్షిస్తూ ఎన్నికల ప్రక్రియ ముగి సే వరకు అప్రమత్తంగా సంబంధిత అధికారులకు సూచించారు.

జిల్లాలో ప్రశాంతంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్

- 724 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియ
- లాల్‌పురం గ్రామ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ
- ఓటర్లతో, పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళిపై ఆరా
- అర్హులైన ఓటర్లంతా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి



గుంటూరు, రాజధాని వాయిస్ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు పేర్కొన్నారు. గురువారం గుంటూరు రూరల్ మండలంలోని లాల్‌పురం గ్రామం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లతో మాట్లాడి ఓటింగ్ సరళి, వారికి ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బందితో మాట్లాడి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 724 పోలింగ్ కేంద్రాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు సజావుగా ఓటు వేసేందుకు అనుకూ లమైన వాతావరణం కల్పించామని వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు సమన్వ యంతో పనిచేస్తున్నారని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ బాధ్యతను గుర్తించి ఎన్నికల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమ త్తంగా ఉంటూ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నికల పోలింగ్‌పై నిరంతర నిఘా

- పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
- వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, డ్రోన్లు, సమర్థ యాప్‌తో పోలింగ్ కేంద్రాలపై నిఘా
- మొబైల్ పార్టీలు, స్టైకింగ్ ఫోర్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు



గుంటూరు, రాజధాని వాయిస్ :జిల్లాలో నిర్వహిస్తున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాల యంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు ఎన్నికల పరిస్థితులను సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పరిణా మాలను పరిశీలిస్తున్నారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను నిశితంగా గమని స్తున్నారు. వీటితో పాటు సమర్థ యాప్ సహాయంతో వివిధ ప్రాంతా ల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షిస్తూ, అవసరమైన చోట్ల సంబంధిత పోలీసు అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న మొబైల్ పార్టీలు, స్టైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్టైకింగ్ ఫోర్స్ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.జిల్లాలో ఇప్పటివరకు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. ఓటర్లు ఎలాంటి వదంతులు, అపోహలను నమ్మకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని, పోలీసు శాఖ సూచనల ను పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి నిర్వహించిన ఈ పర్యవేక్షణలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నేడు ఆఖరు గడువు!

గుంటూరు,రాజధాని వాయిస్ : కృష్ణా–గుంటూరు ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదుకు కావడానికి నవంబరు ఆరవ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని కృష్ణా–గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తెలిపారు.ఒక్కరోజు మాత్రమే గడువు ఉందని, అర్హులైన ఉపాధ్యా యులు వెంటనే ఫారం–19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓటర్ల జాబితాను కొత్తగా రూపొందించడం జరుగుతుందని, గతంలో ఓటర్లుగా నమోదైన ఉపాధ్యాయులు సైతం ప్రస్తుత ఎన్నికల కోసం కొత్తగా ఫారం–19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందరూ గడువు ముగిసేలోగా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.గత ఎన్నికల సమయంలో 13,505 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కాగా, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటి వరకు 10,909 దరఖాస్తులు మాత్రమే అందాయని తెలిపారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు భద్రత

- నకరికల్లు, సత్తెనపల్లి మండలాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పల్నాడు ఎస్పీ జగదీష్ అదహళ్లి
- రూపెనగుంట్ల, దేచవరం, అబ్బూరు గ్రామాల్లో భద్రతా ఏర్పాట్ల తనిఖీ
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు



పల్నాడు, రాజధాని వాయిస్ జిల్లాలో నిర్వహిస్తున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి ఐపీఎస్ గురువారం నకరికల్లు, సత్తెనపల్లి మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలి ంచారు.నకరికల్లు మండలంలోని రూపెనగుంట్ల, దేచవరం గ్రామాలతో పాటు సత్తెనపల్లి మండలంలోని అబ్బూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు. ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలు, పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్న తీరును సమీక్షించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రమపద్ధతిలో క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తీరును పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తీసుకుంటున్న చర్యలపై పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ పరిస్థితు లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతా యుతంగా వ్యవహరి ంచాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన పోలీసు భద్రత కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు పోలీసు శాఖ అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణతో పాటు శాంతిభద్ర తల నిర్వహణకు పల్నాడు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.ప్రశాంత ఎన్నికలు అందరి బాధ్యత అని, ప్రజాస్వామ్య హక్కులకు పల్నాడు పోలీసు శాఖ పూర్తి భరోసా కల్పిస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.

అనుమతులు లేకుండా టపాసులు నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు

- బాణసంచా విక్రయదారులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలి
- లైసెన్సులు ఉన్నవారే టపాసుల విక్రయాలు చేపట్టాలి
- అక్రమ నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక పోలీసు నిఘా
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: పల్నాడు ఎస్పీ జగదీష్ అదహళ్లి



పల్నాడు, రాజధాని వాయిస్ దీపావళి పర్వదినాన్ని పురస్కరిం చుకుని జిల్లాలో బాణసంచా విక్రయాలు, నిల్వలు, వినియోగం విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి ఐపీఎస్ సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా, విక్రయించినా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బాణసంచా వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాణసంచా విక్రయాలు చేపట్టే వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమ తులు, చెల్లుబాటయ్యే లైసెన్సులు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అనుమతులు పొందిన విక్రయదారులు మాత్రమే టపాసుల విక్రయాలు నిర్వహించాలని సూచించారు. దుకాణాలను నిర్దేశించి న బహిరంగ ప్రదేశాల్లోనే, నిర్దిష్ట భద్రతా ప్రమాణాలకు అనుగు ణంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక షెడ్లలో నిర్వహించాలని తెలిపారు. ప్రతి బాణసంచా దుకాణంలో అగ్నిప్రమాదాలను నివారించేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద నీరు, ఇసుక, అగ్నిమాపక పరికరాలను తప్పని సరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బాణసంచా వినియోగ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలకు దారితీసే చర్యలకు సంబంధించిన సూచన బోర్డులను దుకాణాల వద్ద స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. చిన్న పిల్లలను బాణసంచా దుకాణాల్లో విక్రయాల కోసం నియమించరాదని స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా బాణసంచా తయారీ, నిల్వలు, విక్రయాలు చేపట్టే వ్యక్తులపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని ఎస్పీ వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా, తయారు చేసినా సంబంధిత పేలుడు పదార్థాల చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ వ్యాపార కార్యక లాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ప్రజలకు విజ్ఞప్తి: దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లలు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పర్యవేక్షణలో ఉండాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమా చారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతా మని తెలిపారు.నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించా లని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాల ని జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి పిలుపునిచ్చారు.నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం.. సురక్షిత దీపావళి -- సంతోషకర దీపావళి! అని పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సందేశం ఇచ్చింది.

ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రశాంతంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్

- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు
- పలు గ్రామాల్లో పోలింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలన
- స్థానిక నాయకులు, అధికారులతో మాట్లాడి ఓటింగ్ శాతంపై ఆరా



గుంటూరు, రాజధాని వాయిస్ ప్రత్తిపాడు నియోజకవర్గంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఎన్నికల ప్రక్రియను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు డా. బూర్ల రామాంజ నేయులు ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షించారు. పోలింగ్ నిర్వహణ తీరు, ఓటింగ్ సరళిని తెలుసుకునేందుకు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఓవైపు వర్షం కురుస్తున్నప్ప టికీ ఎమ్మెల్యే ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను పరిశీలించడంతో పాటు స్థానిక నాయకులతో మాట్లాడి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులను కలిసి ఇప్పటివరకు నమోదైన పోలింగ్ శాతంపై వివరాలు సేకరించారు.ఈ పర్యటనలో భాగంగా గుంటూరు రూరల్ మండలంలోని వెంగళాయపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అలాగే వట్టిచెరుకూరు మండలంలోని కాట్రపాడు, వట్టిచెరుకూరు గ్రామాలు, కాకుమాను మండలంలోని లింగంగుంటపాలెం, వల్లూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.అదేవిధంగా పెదనందిపాడు మండలంలోని అబ్బినేనిగుంట, గిరిజవోలుగుంటపాలెం గ్రామాలతో పాటు ప్రత్తిపాడు మండలంలోని పాతమల్లాయపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణ తీరును సమీక్షించారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటింగ్ ప్రక్రియ ఎలా కొనసాగుతోందనే అంశాన్ని స్థానిక నాయకులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు పరిస్థితుల నేపథ్యంలోనూ పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరిస్థితులను పరిశీలిం చారు.నియోజకవర్గవ్యాప్తంగా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పర్యవేక్షణ కొనసాగించారు.

ప్లాస్టిక్‌కు వద్దు పర్యావరణం ముద్దు

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలి
- మాచర్ల డిపో మేనేజర్ మార్గరెట్

మాచర్ల నవంబర్ 5 రాజధాని వాయిస్ : బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు 2026లో భాగంగా ఐదవ రోజు కార్యక్రమాన్ని గురువారం మాచర్ల ఆర్టీసీ డిపోలో నిర్వహించారు. డిపో మేనేజర్ మార్గరెట్ ఆధ్వర్యంలో ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులకు నో చెప్పండి (సే టూ నో సింగల్ -యూస్ ప్లాస్టిక్స్) అనే అంశంపై గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను సిబ్బందికి, ప్రయాణికులకు క్లుప్తంగా వివరించారు. ప్లాస్టిక్ సంచులు, కవర్ల వినియోగాన్ని తగ్గించడంతో పాటు పూర్తిగా నివారించాలని సూచించారు. వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన కాగితపు సంచులు, కవర్లు తదితర వస్తువులను వినియోగించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా సుస్థిర జీవనశైలికి బాటలు వేయవచ్చని అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ మనం



దరి బాధ్యత అని ప్లాస్టిక్ కు దూరంగా ఉందామని డిపో మేనేజర్ మార్గరెట్ డిపో సిబ్బంది, ప్రయాణికులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, స్టాల్ యజమానులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

శ్రీలంక అంతర్జాతీయ అంతరిక్ష సదస్సుకు తెలుగు విద్యార్థుల ఎంపిక

అమరావతి, నవంబర్ 5 రాజధాని వాయిస్ : హిమాలయ స్పేస్ సెంటర్, శ్రీలంక విద్యాశాఖ సంయుక్తంగా వచ్చే ఏడాది జనవరి 9న నిర్వహించనున్న గ్లోబల్ స్పేస్ ప్రోగ్రామ్‌కు భారత్ తరఫున తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఎంపికయ్యారు. అక్టోబర్ 29న ముగిసిన యంగ్ ఆస్ట్రోనాట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో ప్రతిభ చాటిన వీరికి ప్రయాణ, వసతి ఖర్చులన్నీ నిర్వాహక సంస్థలే భరించనున్నాయి.ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి బాల యేసు హైస్కూల్ (నగరం) విద్యార్థి అందే ధీరజ్ కృష్ణ, మాంటిసోరి హైస్కూల్ (గుంటూరు) విద్యార్థిని షేక్ రీనా నికాత్ ఎంపిక కాగా, తెలంగాణ

నుంచి అక్షర హైస్కూల్ విద్యార్థిని టి. అలకనంద శ్రీ, జ్ఞాన సరస్వతి విద్యా మందిర్ విద్యార్థిని జి. మనీషా ఎంపికయ్యారు. అలాగే గుంటూరు కేరీర్ జూనియర్ కాలేజ్ విద్యార్థి కె.వి. సెబాస్టియన్ ప్రత్యేక ఆహ్వానితులుగా అర్హత సాధించారు. పలు అంతర్జాతీయ సంస్థల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ దేశాల డెలిగేట్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పరిషత్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గించేందుకు
వైసీపీ కుట్రలు.. ఈసీకి ఆధారాలతో ఫిర్యాదు

- వైసీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు
- చీరాల, సత్తెనపల్లి, పులివెందులలో దాడులు, అలజడులపై ఫిర్యాదు
- ఎన్నికల కమిషనర్, ఐజీని కలిసి ఫిర్యాదు చేసిన కూటమి ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, బుచ్చిరాంప్రసాద్
- అరాచకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




గుంటూరు, రాజధాని వాయిస్ : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కూటమి ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, బుచ్చిరాం ప్రసాద్ ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేలా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ, టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యేలు ఎన్నికల కమిషనర్‌తో పాటు ఐజీని కలిసి వైసీపీ నేతల చర్యలపై ఆధారాలతో కూడిన ఫిర్యాదును అందజేశారు.ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీకి పరాజయాన్ని మిగిల్చి కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ఆ ఓటమిని జీర్ణించుకోలేక ప్రస్తుత పరిషత్ ఎన్నికల్లో కూడా ఓటమి తప్పదనే భయంతో వైసీపీ నేతలు ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను భయపెట్టడం, ఎన్నికల వాతావరణాన్ని అశాంతియుతంగా మార్చడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు.ముఖ్యంగా చీరాల, సత్తెనపల్లితో పాటు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైసీపీ నేతలు ఇతర ప్రాంతాల నుంచి మూకలను రప్పించి అలజడి సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడుతూ ఎన్నికల సమయంలో ఉద్రిక్త పరిస్థితులు కల్పిస్తున్నారని, ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు, ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు వెల్లడించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఏకగ్రీవాల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడి, ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో ఒక్క ఎన్నిక కూడా ఏకగ్రీవం కాకూడదంటూ జగన్ మాట్లాడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని గళ్లా మాధవి విమర్శించారు. కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోకుండా ప్రజలకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. పులివెందులలో ఎదురైన రాజకీయ పరిణామాలతో వైసీపీ నాయకత్వం అసహనానికి గురవుతోందని విమర్శించారు .ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, దాడులు, బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారని గళ్లా మాధవి ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు.కాగా, ఈ ఫిర్యాదు సందర్భంగా ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, బుచ్చిరాంప్రసాద్ ఎన్నికల సంఘం అధికారులను కలిసి తమ అభ్యంతరాలను వివరించారు.

గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో
కోవెలమూడి దంపతులకు ఘన సన్మానం

- గుంటూరు మేయర్ లక్ష్మీ అపర్ణ, రవీంద్ర (నాని) దంపతులకు ఆత్మీయ సత్కారం
- నెహ్రూనగర్‌లో ప్రత్యేక సన్మాన సభ నిర్వహణ
- గోసంరక్షణ కార్యక్రమాలను పరిశీలించిన మేయర్ దంపతులు

గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు నగర మేయర్‌గా కోవెలమూడి లక్ష్మీ అపర్ణ అఖండ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, రవీంద్ర (నాని) దంపతులకు ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు.గుంటూరు నగరంలోని నెహ్రూనగర్ 7వ లైనులో గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన కార్యక్రమానికి కోవెలమూడి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు తమ సంప్రదాయ ఆచారాల ప్రకారం దంపతులకు ఘన స్వాగతం పలికి, గౌరవ మర్యాదలతో సత్కరించారు. మేయర్‌గా విజయం సాధించిన లక్ష్మీ అపర్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభినందనలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు చూపిన ప్రేమాభిమానాలు, అందిం చిన ఆశీర్వాదాల పట్ల కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, రవీంద్ర (నాని) దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు, పెద్దలు అందిస్తున్న ఆదరాభిమానాలు తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.అనంతరం గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో సంరక్షించబడుతున్న గోవులను కోవెలమూడి దంపతులు సందర్శించారు. గోవుల సంరక్షణ కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలు, వాటికి కల్పిస్తున్న వసతులు, నిర్వహణ విధానాలను ఆసక్తిగా



పరిశీలించారు. గోసంరక్షణ కోసం సంఘం చేస్తున్న సేవలను అభినందించారు.ఈ సందర్భంగా కోవెలమూడి దంపతు లు మాట్లాడుతూ ప్రజల ప్రేమాభిమానాలు, పెద్దల ఆశీర్వాదాలే తమకు కొండంత బలమని తెలిపారు. తమ విజయాన్ని పురస్కరి ంచుకుని ఆత్మీయంగా సత్కరించిన గోసంరక్షణ సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమం ఆత్మీయ వాతావ రణంలో కొనసాగింది.

ఇంద్రకీలాద్రిపై కార్తీక మాస పూజలు, భవానీ దీక్షలపై సమీక్ష!

ఇంద్రకీలాద్రి, రాజధాని వాయిస్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో రానున్న కార్తీక మాస ప్రత్యేక పూజలు, భగినీ హస్తభోజనం సందర్భంగా శ్రీ అమ్మవారి గాజుల అలంకారోత్సవం, మరియు వార్షిక శ్రీ భవానీ దీక్ష ఉత్సవాల ముందస్తు ఏర్పాట్లపై గురువారం సాయంత్రం పరిపాలనా భవనంలోని మీటింగ్ హాల్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానాచార్య శ్రీ శివ ప్రసాద్ శర్మ,వైదిక కమిటీ సభ్యులు శ్రీ శంకర శాండిల్య , డిప్యూటీ ఈవో కిషోర్ కుమార్,అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఇఇ రమాదేవి, ఏఈవోలు చంద్ర శేఖర్, సుధారాణి, రమేష్ బాబు, గంగాధర్, తిరుమలేశ్వరరావు, లక్ష్మి ప్రసన్న మరియు సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడు తూ.. నవంబర్ 10 నుండి ప్రారంభం కానున్న కార్తీక మాసంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆలయంలో జరిగే ఆకాశదీపం, నిత్య అభిషేకాలు, బిల్వార్చనలు, కార్తీక పౌర్ణమి నాటి కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నవంబర్ 11న భగినీ హస్తభోజనం పర్వదినాన శ్రీ కనకదుర్గ అమ్మవారికి నిర్వహించే విశేష గాజుల అలంకారోత్సవ దర్శనానికి విచ్చేసే భక్తులకు క్యూలైన్లలో సౌకర్యాలు, ప్రసాద వితరణలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం నవంబర్ 20 నుండి ప్రారంభం కానున్న భవానీ దీక్షాధారణలు, డిసెంబర్ 24న జరిగే కలశజ్యోతి మహోత్సవం, డిసెంబర్ 30 నుండి జనవరి 03 వరకు జరిగే దీక్షా విరమణల ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రం నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిగా తరలివచ్చే భవానీ భక్తులకు కేశఖండన శాలలు, స్నానఘట్టాలు, తాగునీరు, నిరంతర అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం నిల్వలు మరియు హోమగుండాల వద్ద భద్రతా చర్యలను ఇంజినీరింగ్, భద్రతా విభాగాలతో సమన్వయం చేసుకుని ముందస్తుగానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రానికి వచ్చే భక్తులెవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు, సమష్టి బాధ్యతతో పనిచేయాలని ఈవో ఆదేశించారు.



ఇంద్రకీలాద్రిపై అన్నప్రసాద వ్యవస్థ ఆధునీకరణపై ఈవో సమీక్ష!

ఇంద్రకీలాద్రి, రాజధాని వాయిస్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తులకు నిరంతరం అందించే శ్రీ అమ్మవారి పవిత్ర అన్నప్రసాదం నాణ్యత, తయారీ విధానం మరియు పంపిణీ ఏర్పాట్లను మరింత పటిష్టం చేసే దిశగా దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దేవస్థానం ఇప్పటికే నియమించిన ప్రత్యేక కమిటీ అభిప్రాయములు పై గురువారం ఉదయం ఈవో ఛాంబర్‌లో కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో హరే కృష్ణ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) హరితో పాటు దేవస్థాన అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం విభాగాల అధికారులు సుధారాణి, చంద్రశేఖర్, ఏఈవో రమేష్ బాబు,ఇఇ రమాదేవి, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగా రావు పాల్గొన్నారు. హరే కృష్ణ ఫౌండేషన్ తమ 'అక్షయ పాత్ర' విభాగం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది మందికి అత్యంత పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరాయంగా అందిస్తూ విశేష సేవలందిస్తున్న నేపథ్యాన్ని ఈ సందర్భంగా ప్రముఖంగా చర్చించారు.అదే తరహాలో ఇంద్రకీలాద్రిపై నిత్యం తరలివచ్చే వేలాది మంది భక్తులకు స్వచ్ఛమైన, రుచికరమైన వేడి అన్నప్రసాదాన్ని వేగవంతంగా అందించేందుకు అధునాతన యంత్రాల వినియోగం, వంటశాల ఆధునీకరణ మరియు పంపిణీ వ్యవస్థల నిర్వహణపై సమగ్ర కార్యాచరణను రూపొందించారు.ఈ సందర్భంగా ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ.. భక్తులకు అన్నప్రసాద వితరణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అత్యంత పకడ్బందీ ఏర్పాట్లు చేయడానికి దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు అనుసరించి ప్రసాద తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించడం, వంటశాల పరిశుభ్రత, మరియు రద్దీ సమయాల్లో క్యూలైన్లలోని భక్తులకు సైతం సత్వరమే వేడి అన్నప్రసాదం అందేలా నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి కార్యాచరణ రూపొందించాలని, ప్రస్తుతం భోజనం తయారీకి అవుతున్న ఖర్చు, ఆధునిక వంట శాలలో భోజనం తయారుకు అవుతున్న ఖర్చు బేరీజు వేసి నివేదిక పంపాలని స్పష్టం చేశారు.



ఘనంగా ఓం అవధూత కొండయ్యస్వామి 45వ జన్మదిన వేడుకలు!

మైదుకూరు, రాజధాని వాయిస్ : మైదుకూరు నీళ్లస్వామి గ్రామంలోని పూసయ్యగారి ఆశ్రమం, ధరణి తిమ్మాయపల్లె గ్రామం, మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఓం అవధూత కొండయ్యస్వామి వారి 45వ జన్మదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవధూత కొండయ్యస్వామి వారు స్వయంగా 3,000 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. స్వామివారి జన్మదిన వేడుకలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఓం కొండయ్యస్వామి వారి భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులకు నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు. ఛాబాల, వజ్రకరూరు, పాతపల్లె, యల్లనూరు, ఉరవకొండ గ్రామాలకు చెందిన భక్తులు వంట కార్యక్రమాల్లో పాల్గొని అన్నదాన సేవలు అందించారు.వేడుకల్లో భాగంగా రాయలసీమ వృత్తి కళాకారుల సంఘం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెక్కభజన, విశ్వనాథపురానికి చెందిన అశోక్ కోలాట బృందం ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన, దేగపూడి భజన బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.రాత్రి 9 గంటలకు నరసరావుపేట ప్రభ బృందం ఆధ్వర్యంలో ప్రభ కార్యక్రమం, బద్వేల్‌కు చెందిన శివసాయి ఈవెంట్స్ వారిచే ఆర్కెస్ట్రా నిర్వహించారు. అలాగే జబర్దస్త్ ప్రముఖ కళాకారులు హైపర్ ఆది, బుల్లెట్ భాస్కర్, రైజింగ్ రాజు, దొరబాబు, సన్నీ, నూకరాజు, శాంతి స్వరూప్, సాయి వర్షిని, హరిత బృందం తమ హాస్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. శ్రీ సాయి నాట్య కళాసమితి, అద్దంకి శ్రీనివాసరావు బృందం ఆధ్వర్యంలో గయోపాఖ్యానం యుద్ధ సన్నివేశం, చింతామణి పూర్తి నాటకాన్ని ప్రదర్శించారు.**శుక్రవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు**జన్మదిన వేడుకల్లో భాగంగా నవంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు రాష్ట్రస్థాయి వృషభరాజములకు ప్రత్యేక బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు అప్పరాజపేట, బద్వేల్‌కు చెందిన ప్రైమ్ కామన్ ఫౌండేషన్ దాత బొమ్మన సుబ్బరాయుడు సహకారం అందిస్తున్నారు. భక్తబృందం ఆధ్వర్యంలో వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. స్వామివారి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.



ఎమ్మెల్యే గంటాను కలిసిన కూటమి కార్పొరేటర్లు!

విశాఖపట్నం, రాజధాని వాయిస్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను టీడీపీ కార్పొరేటర్లుగా గెలిచిన గాడు చిన్ని కుమారి లక్ష్మి (3 వార్డు), పీవీ నరసింహం (120 వార్డు), గరే జ్యోతి (10 వార్డు), పాసి సుస్మిత (4 వార్డు) పిల్లా రేవతి (8 వార్డు), బీజేపీ కార్పొరేటర్ పరశురామరాజు (54 వార్డు) గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమపై నమ్మకం ఉంచి కార్పొరేటర్ టికెట్లు ఇచ్చినందుకు వారు గంటాకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజలు ఉంచిన నమ్మకాన్ని పెంపొందించుకునేలా పని చేసి.. పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా గంటా చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు పట్టం కడుతున్నారని మున్సిపల్ ఎన్నికల ఏకపక్ష ఫలితాలు మరోసారి విస్పష్టం చేశాయని ఆయన పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పారన్నారు. పార్టీ నాయకులు పిల్లా శివకృష్ణ, పిల్లా నరసింగరావు, గాడు యశ్వంత్, గరే గుర్నాథ్, పాసి త్రినాథ్, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com